# జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసి..

**చిత్రం: బొబ్బిలిపులి (1982)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: J V రాఘవులు**

---

**పల్లవి:**

జననీ జన్మ భూమిశ్చ.. స్వర్గాదపీ గరీయసి..

స్వర్గాదపీ గరీయసి!!

ఏ తల్లి నిను కన్నదో?? ఏ తల్లి నిను కన్నదో..

ఆ తల్లినే కన్న భూమి గొప్పది రా!!

జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసి..

స్వర్గాదపీ గరీయసి!!

**చరణం 1:**

నీ తల్లి మోసేది నవమాసాలేరా..

ఈ తల్లి మోయాలి కడవరకు రా

కట్టే కాలే వరకు రా!!

ఆ ఋణం తలకొరివి తో తీరేను రా..

ఈ ఋణం ఏ రూపాన తీరేది రా??

ఆ రూపమే ఈ జవాను రా.

త్యాగానికి మరో రూపు నువ్వు రా!!

జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసి..

స్వర్గాదపీ గరీయసి!!

## చరణం 2:

గుండె గుండెకు తెలుసు గుండె బరువెంతో..

ఆ గుండెకే తెలుసూ గుండె కోత బాధెంతో..

నీ గుండె రాయి కావాలి.. ఆ గుండెల్లో ఫిరంగులు మోగాలి!!

మనిషిగా పుట్టిన ఓ మనిషీ..

మారాలి నువ్వు రాక్షసుడిగా..

మనుషుల కోసం.. ఈ మనుషుల కోసం..

నీ మనుషుల కోసం!!

జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసి..

స్వర్గాదపీ గరీయసి!!